18 సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
19 డిసెంబర్ 2024 | గురువారం | పేజీలు : 9

## లగ చర్ల ఘటనలో 25 మందికి బెయిల్



పట్నం నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

కొడంగల్, డిసెంబరు 18(మేజర్ న్యూస్) :
కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం లగచర్లలో గత నెల 11న అధికారులపై జరిగిన దాడి ఘటనలో 25 మందికి నాంపల్లి స్పెషల్ కోర్టు బుధవారం బెయిల్ మంజూర్ చేసింది. ఈ ఘటనలో ఏ-1గా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు 24 మందికి బెయిల్ మంజూరైనట్లు పోలీసులు తెలిపారు. పట్నం నరేందర్‌రెడ్డికి రూ.50వేల పూచీకత్తు, మిగతా 24 మందికి రూ.20వేల పూచీకత్తుపై బెయిల్ మంజూరైంది. లగచర్ల ఘటనలో 3 నెలల పాటు ప్రతీ బుధవారం పట్నం నరేందర్‌రెడ్డితో పాటు మిగతా 24 మంది విచారణకు హాజరు కావాలని కోర్టు ఆదేశించినట్లు పోలీసులు తెలిపారు.

# సిపిఐ వారోత్సవాలు

## వాడ వాడలా ఘనంగా జరుపుకోవాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి
- పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని మంత్రి వినతి.



మంత్రిని కలిసిన సీపీఐ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 18) : వాడవాడల సీపీఐ వారోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి అన్నారు. సీపీఐ పార్టీ 100 వసంతాల వేడుకల గోడ పత్రికను బుధవారం చేవెళ్లలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీపీఐ పార్టీ ఆవిర్భావించి డిసెంబర్ 26తో వందేళ్లు అవుతుందని, గ్రామగ్రామాన సీపీఐ వందేళ్ల వారోత్సవాలు ఘనంగా జరుపుకోవాలన్నారు. సీపీఐ పార్టీ పేదలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, గీతా పనివా ళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణగౌడ్, శివ, యాదగిరి, శ్రీకాంత్, మురళి తదితరులు ఉన్నారు.

**గుడిసె వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి....**చేవెళ్ల మండల కేంద్రంలోని సర్వే నెం. 75గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని బుధవారం జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్‌బాబు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజ రవీంద్రచారి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి, రామకృష్ణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చందుయాదవ్, మహిళా సమైక్య సభ్యురాలు కన్నెగారి లక్ష్మి తదితరులు ఉన్నారు.




రికార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న ఏసిపి రంగస్వామి

## నేర నియంత్రణలో

### ఎలాంటి అలసత్వానికి తావు ఉండరాదు

- షాద్ నగర్ ఎసిపి రంగస్వామి

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపులో పోలీసులు ఎలాంటి అలసత్వానికి తావివ్వరాదని షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి సూచించారు. ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఏసిపి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సి.ఐ ప్రమోద్‌కుమార్, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల ఎస్.ఐ వెంకటేష్‌తో పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాల అధుపుకు చర్యలు, క్రైమ్‌రేట్ వివరాలతో పాటు కేసుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పోలీస్‌స్టేషన్ రికార్డులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి రంగస్వామి మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు నిమిత్తం వచ్చేవారి పట్ల మర్యాదగా మసులుకొని దొంగతనాలు, అల్లర్లు చోటుచేసుకోకుండ అప్రమత్తంగా వుండాలని ఆదేశించారు.ఏసిపి రంగస్వామి పి.ఎస్‌ను సందర్శించిన సమయంలో సి.ఐ ప్రమోద్, ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్‌తో పాటు తలకొండపల్లి ఎస్.ఐ శ్రీకాంత్, పోలీస్ ఉద్యోగులు ఉన్నారు.

పని ఒత్తిడి భారం భరించలేక గ్రామపంచాయతీ కార్యదర్శులు గోస పడుతున్నారు.! ప్రభుత్వ రంగంలో పని విషయంలో ప్రతి ఉద్యోగికి పరిధి అంటూ ఉంటుంది. కానీ గ్రామపంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న వారి పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఈ పని చేస్తే సరిపోతుందని కాకుండా... అన్ని పనులు వారే చేయాల్సి వస్తుంది. గ్రామ పంచాయతీ సర్పంచులు పదవీ కాలం ముగిసి దాదాపు పది నెలలు అవుతున్నా అభివృద్ధి కుంటుపడుతున్నా పంచాయతీ కార్యదర్శులు పంచాయతీలు కళ తప్పకుండా అభివృద్ధికి పాటు పడుతూ తమ వంతు ప్రయ్నతంగా అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నారు.






## పంచాయతీ కార్యదర్శుల

# కష్టాల నౌకరి

- పని ఒత్తిడిలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు
- వన్ మ్యాన్‌గా కార్యదర్శుల పనితీరు
- కార్యదర్శులకు తప్పని తిప్పలు
- అహర్నిశలు శ్రమిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) :పని ఒత్తిడి భారం భరించలేక గ్రామపంచాయతీ కార్యదర్శులు గోస పడుతున్నారు.! ప్రభుత్వ రంగంలోని పని విషయంలో ప్రతి ఉద్యోగికి పరిధి అంటూ ఉంటుంది. కానీ గ్రామపంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న వారి పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఈ పని చేస్తే సరిపోతుందని కాకుండా... అన్ని పనులు వారే చేయాల్సి వస్తుంది. గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీ కాలం ముగిసి దాదాపు పది నెలలు అవుతున్న వెలవెలబోతున్న గ్రామ పంచాయతీలకు కార్యదర్శి రూపంలో పోతున్న వన్నెను పోకుండా గ్రామ పంచాయతీ కళ తప్పకుండా తమ వంతు ప్రయత్నంగా అహర్నిశలు పాటు పడుతూనే ఉన్నారు. సర్పంచ్ లేకుండానే గ్రామ పంచాయతీలు ఇంకా పనిచేస్తున్నాయంటే కేవలం గ్రామ పంచాయతీ కార్యదర్శి వన్ మ్యాన్ షోగా మారి సర్పంచ్ లేకున్నా గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుకుంటే చేయొచ్చని నిరూపిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి.. కలెక్టర్ వచ్చిన..ఆర్డీవో వచ్చిన... స్పెషలాఫీసర్ వచ్చిన.. ఏ పై స్థాయి అధికారి వచ్చిన అంత చూసుకునేది సర్దుబాటు చేసేది ప్రస్తుతం కార్యదర్శి మాత్రమే మిగతా 2లో

# పంచాయతీ కార్యదర్శుల కష్టాల నౌకరి

మొదటిపేజీ తరువాయి...

**వన్ మ్యాన్ షోగా.. కార్యదర్శిల పనితీరు :** గ్రామ పంచాయతీ సర్పంచులు కార్యదర్శిలకు పని భారం తగ్గేది. ఎందుకంటే ఏ వార్డులో ఏ సమస్య ఉన్న ఆ సమస్య ముందుగా క్షేత్రస్థాయిలో ఉన్న వార్డు మెంబర్ కు అటుపై సర్పంచ్.. ఉప సర్పంచ్ సమక్షంలో ప్రత్యమ్నాయ మార్గాలను వారే చూసేవారు. కానీ ఇప్పుడు వారి లేని తరుణంలో ప్రత్యక్షంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రంగంలోకి దిగి వార్డు వార్డులో గల సమస్యలను తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించే దిశగా తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా ఏ వార్డులోనైనా మురికి కాలువలు.. చెత్త పేరుకుపోయిన, బోర్లు పనిచేయకపోయినా.. చెత్త బండి రాకపోయినా.. ఏ సమస్యకైనా ప్రతి సమస్యను తనదైన శైలిలో పనిచేస్తూ సమస్యను పరిష్కరించడంలో ముందుంటున్నారు. సమస్య వచ్చిందని ఆయా వార్డు వాసులు చెప్పడంతో ఆ సమస్యకు పరిష్కార మార్గం కొద్దిగా ముందో... వెనుకో మాత్రం పరిష్కారం చేస్తున్నారు.

**గ్రామపంచాయతీ కార్యదర్శికి.. తప్పని తిప్పలు... :** కులగణన సర్వేకు వచ్చిన ప్రతి అధికారి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించుకుని రావడం ఆనవాయితీగా ఇప్పటి వరకు కొనసాగింది. అయితే ఇందులో కొసమెరుపు ఏంటంటే సదరు కుల గణనకు వెళ్లే అధికారులు మధ్యాహ్నం కూడా లంచ్ బాక్సులు తెచ్చుకోకపోతే కార్యదర్శి దగ్గర ఉండి వాళ్లకు లంచులు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొన్న వైనం.. కార్యదర్శి కూడా ఎక్కడి నుండి తేవాలో ఎలా నెట్టుకు రావాలో అడపాదడపా అన్ని కష్టాలు పడి ఒక దారిన పడ్డాము అనుకునేలోపే ప్రభుత్వం వారు తీసుకువచ్చిన కులగణన సర్వే నిర్వహించిన సర్టిఫికెట్లు ఆన్లైన్ ద్వారా ఎంట్రీ చేయించడం అది కూడా కార్యదర్శిలకు ఆ పని అప్పగించడంతో ఇంకా వారి పని పెనం మీద రొట్టెలా మారింది. ఇదంతా పూర్తయిందని అనుకునే లోపు మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొంటూ తమ గోసలు చెప్పుకోలేక అనేక అవస్థలు పడుతున్నామని పలువురు కార్యదర్శిలకు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## సొంత నిధులతో అంగన్‌వాడీ కేంద్రానికి రంగులు వేయించిన కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి




అంగన్‌వాడీ కేంద్రానికి సొంత నిధులతో పెయింటింగ్ వేయించిన కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18) : నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ లో అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు తన వంతు చొరవ చూపుతానని మున్సిపల్ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. కౌన్సిలర్ రూ.35 వేల సొంత నిధులతో అంగన్‌వాడీ కేంద్రానికి బుధవారం పెయింటింగ్ పనులు, బొమ్మలను గీయించారు. కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన ప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. అమరేందర్‌రెడ్డి చేస్తున్న కార్యక్రమాలకు గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఇదే కాకుండా గ్రామంలోని రోడ్లను పరిసరాల పరిశుభ్రతపై ఆయన ప్రత్యేక చొరవ చూపారని స్థానికులు తెలుపుతున్నారు.

## మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పహాడి షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, మామిడిపల్లి గ్రామం, రంగనాయకుల కాలనీలో నివాసముంటున్న పత్లావత్ రోజా, తన తల్లి జాతవత్ జమ్మా (50) అనారోగ్యంతో బాధపడుతూ కూతురు వద్దే ఉంటుంది. ఈనెల 18న ఉదయం 8: గంటలకు రోజా తన భర్తతో కలిసి డ్యూటీకి వెళ్లాగా, ఆ సమయంలో తన తల్లి ఇంట్లోనే ఒంటరిగా ఉంది. అదేరోజు మధ్యాహ్నం ఆమె పిల్లలు పాఠశాల నుంచి ఇంటికి వచ్చి చూడగా రోజా తల్లి ఇంట్లో కనిపించలేదు. ఈ విషయమై కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో ఆమె తల్లి ఆచూకీ కోసం చుట్టుపక్కల ప్రాంతాల వద్ద వెతికిన ప్రయోజనం లేకపోయింది. ఆమె తల్లి లంబాడ, తెలుగు, హిందీ భాషలు మాత్రమే మాట్లాడుతుందని, పత్లావత్ రోజా కుటుంబ సభ్యులు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదులో తెలిపారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అయ్యప్ప స్వాములకు నిత్యన్నదానం చేసిన నాగుల నరేందర్‌ను సన్మానించిన గుండ్రపల్లి రాజేష్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18) : అయ్యప్ప స్వాముల మాలధారణ చేసుకున్న అయ్యప్ప స్వాముల కోసం సొంత నిధులతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 19 వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి నాగుల నరేందర్ సొంత నిధులతో అన్నదానం చేయడం హర్షించదగ్గ విషయమని రంగారెడ్డి జిల్లా యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండ్రపల్లి రాజేష్ అన్నారు. మాల ధరించి అన్నదానం చేస్తున్న నేపథ్యంలో బుధవారం నరేందర్‌ను గుండ్రపల్లి రాజేష్ సన్మానించారు. ఈ సందర్భంగా గుండ్రపల్లి రాజేష్ మాట్లాడుతూ.. పీరంచెరువు దాసాంజనేయ స్వామి దేవాలయంలో వందలాది మంది స్వాములకు అన్నదానం నాణ్యమైన భోజనాలు పెట్టి సేవ చేస్తున్నారని నరేందర్‌ను కొనియాడారు. నాగుల నరేందర్ ప్రజా సేవతో పాటు అయ్యప్ప స్వాములకు నిత్యన్నదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారని అన్నారు. ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలను భగవంతుని ఆశీస్సులతో కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసి మాజీ జడ్‌పిటిసి

- కడ్తాల్ మండలంలో పర్యటించాలని విజ్ఞప్తి చేసిన మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ తెలిపారు. ఈసందర్భంగా అసెంబ్లీ సమావేశాలకు ఆటో డ్రైవర్ యూనిఫాంలో హాజరైన కేటీఆర్‌ను కలిసి కడ్తాల్ మండలంలో పర్యటించాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిర్మించిన నూతన ఇంటిని ప్రారంభించేందుకు రావాలని కేటీఆర్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే కడ్తాల్ మండలంలో పర్యటిస్తానని హామీ ఇచ్చారని దశరథ్‌నాయక్ తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- కాంగ్రెస్ నాయకులు చింత సాయి తేజేశ్వర్



ఇండ్లులేని పేదల నుండి వివరాలు సేకరిస్తున్న సర్వే అధికారులు

కొత్తూర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18):కొత్తూరు మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతోంది. సర్వే అధికారులు ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వం ద్వారా రూపొందించబడ్డ మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు చింతసాయి తేజేశ్వర్ సర్వే అధికారులకు సహకరిస్తూ అర్హుల ఎంపికలో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో సర్వే అధికారులు పరిశీలించి లబ్ధిదారుల ఎంపికకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని ఇండ్లులేని పేదలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మేయర్



కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన.

బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 18): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్లో వైష్ణవి కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాళ్ల గూడెం సంతోష శ్రీనివాసరెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్ కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



బాధిత కుటుంబీకులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18):
ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసిన వైద్య ఖర్చుల చెక్కులను బుధవారం మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన శంకరయ్యకు 60వేల రూపాయలు, ఓర్సు పద్మకు 13వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నదని, నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బాధిత కుటుంబీకులు, గ్రామస్థులు షఫీ, రాములు, సత్యం, బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఒగ్గుడోలు కళ శిక్షణ శిబిరం

● రాష్ట్ర ఒగ్గుడోలు శిక్షణ సంచాలకులు మామిడి హరికృష్ణ



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): మండలం పరిధిలోని ఎన్నేపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణంలో తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ శ్రీ మల్లికార్జున ఒగ్గుకళా సేవసమితి, నాందార్ పూర్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజకళాల పరిరక్షణలో భాగంగా ఒగ్గడోలు శిక్షణ సంచాలకులు మామిడి హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఅపూర్వ సహకారంతో ఈ శిక్షణ శిభిరం 21రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.భాషా సాంస్కృతిక శాఖ ఈ శిక్షణ శిభిరంలో పాల్గొనడానికి 100మంది విద్యార్థులకు అవకాశం కల్పించింది. 32రకాల అడుగులు, దారువులు, విన్యాసాలతో కూడిన ప్రదర్శన 2025 జనవరి 07తేదీ నాడు ముగింపు ఉత్సవంలో బాల ఒగ్గులు ప్రదర్శించనున్నారు. ప్రధాన శిక్షకులుగా ఒగ్గు బీరు శిక్షకులుగా శివకుమార్,రఘువేందర్,ఒగ్గు మల్లేష్ పాల్గొననున్నారు. ఈ ఒగ్గుడోలు శిక్షణ ముఖ్య ఉద్దేశం అంతరించి పోతున్న కళలకు మల్లి జీవం పోసి వెలికితీయడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం పెట్టుకొని ఈ శిక్షణ శిభిరం ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఎన్కేపల్లి గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, చంద్ర రెడ్డి,మాజీ సర్పంచ్ శంకర్ దేవాలయం ధర్మకర్త పూజారి కిష్టప్ప, తాండూరు మాజీ జడ్పీటీసీ గౌడి మంజుల వెంకటేశం,కురుమ జిల్లా ఒగ్గుబీర్ల సంఘము అధ్యక్షులు పూజారి శాంతప్ప,ఉపాధ్యక్షుడు పూజారి శంకరప్ప,పెద్దలు గౌతపూర్ పూజారి చంద్రయ్య,అగ్గనుర్ పూజారి మల్లప్ప, తాండూర్ నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు నాగరం జగదీష్,ఉపాధ్యక్షుడు పూజారి పాండు, యాలాల మండల అధ్యక్షుడు గోర్పల్లి సతీష్,తాండూర్ టౌన్ అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు చీమల నర్సింలు తాండూర్ మండల అధ్యక్షుడు జినుగుర్తి నర్సింలు, పెద్దేముల్ మండల ఉపాధ్యక్షుడు కుర్వ బాలు, జిల్లా గొర్ల కపరుల మాజీ డైరెక్టర్ గౌతపూర్ వెంకటయ్య,బషీరాబాద్ మండల అధ్యక్షుడు నవల్గా అంజిలయ్యా, ఉపాధ్యక్షుడు మనిక్ రావ్,తాండూర్ కురుమ మాంబాపూర్ రాజు ఎన్కేపల్లి పెర్కంపల్లి గ్రామ పెద్దలు పాల్గొని యువ బాల ఒగ్గులను తదితరులు పాల్గొన్నారు.



## అల్పాహారం ప్రారంభం చేసిన కాంగ్రెస్ నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): .మండలం లోని గుండేపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో హరే కృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత అల్పాహారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చిన హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ పౌండేషన్ సేవలను కొనియాడారు. కొడంగల్ నియోజకవర్గంలోని 312 పాఠశాలలకు 28 వెయ్యిల విద్యార్థులకు అల్పాహారన్ని మంచి పరిణామానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమం లో గుండే పల్లి కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం నాణ్యత లేకుంటే కఠిన చర్యలు

● విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఇంచార్జి ఎమ్మార్వో దానయ్య



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):

మండలం పరిధిలోని బెన్నూర్, కమల్ పూర్,విశ్వనాథ్ పూర్ గ్రామలలోని ప్రభుత్వం అంగన్వాడి కేంద్రంలో ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు మంచి విద్యా బోధన లేకుంటే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని యాలాల ఇంచార్జ్ ఎమ్మార్వో దానయ్య మాట్లాడుతూ.... నూతనంగా ఆవిష్కరించిన మేను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి అన్నారు. ఆయన వెంట ఆర్ఐలు వేణు శివ చరణ్ ఉన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): మండలం పరిధిలోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థి చందు యాదవ్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థి ఎంపిక ఈ నెల 21నుండి 25 వరకు జరిగే జాతీయస్థాయి ఖోఖో పోటీలు ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యలో జరుగుతున్న పోటీలకు తెలంగాణ ఖోఖో టీం నుండి గౌతమ్ మోడల్ స్కూల్ నుండి ఎంపికైన విద్యార్థిని పాఠశాల యజమాన్యం కరెస్పాండెంట్,మైపాల్ రెడ్డి, డైరెక్టర్ సంగారెడ్డి, ప్రిన్సిపల్ కొండల్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్ రెడ్డి ,పిఈటి గాఫర్ తదితరులు అభినందించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ....,తాండూరు నియోజకవర్గం గ్రామీణ ప్రాంతానికి చెందిన చందు యాదవ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పలువురు అభినందించారు.

## మెప్మా ఆర్పీల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం

### సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్



తెలంగాణ మెప్మా ఆర్పిల యూనియన్ (సి ఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు ఎన్.బాలమణి



కార్యదర్శిగా సిహెచ్. నంద

మేడ్చల్ జిల్లా ప్రతి నిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): మెప్మా ఆర్పీల సమ స్యలను పరిష్కరించ కపోతే రాష్ట్రవ్యా ప్తంగా ఆందోళన చేపడతామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ హెచ్చరించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న ఆయన, ప్రభుత్వం అనేక రకాల పను లు ఆర్పీలతో చేయిస్తూనే నెలకు రూ.6000 మాత్రమే వేతనం ఇవ్వడం దారుణ మని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు 6000 రూపాయలతో బ్రతకగలరా? అని ప్రశ్నిస్తూ, వెంటనే కనీస వేతనం రూ.26,000, బీమా, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఎన్. బాలమణి, కార్యదర్శిగా సిహెచ్. నంద ఎన్నికయ్యారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆర్పీలు హెచ్చరించారు.



## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



జెర్సీలు అందజేస్తున్న మాజీ వార్డ్ సభ్యులు నవీన్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ యాదవ్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): విద్యార్థులు విద్యలోనే కాదు, క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని మూడు చింతల పల్లి మండలం ఉద్దెమర్రి గ్రామ మాజీ వార్డు సభ్యులు ఆర్. నవీన్ కుమార్, శ్రీనివాసరెడ్డి, మధుసూదన్ యాదవ్ అన్నారు.సీఎం కప్ కబడ్డీ పోటీలు శామీర్ పేట మండల స్థాయిలో జరుగగా, మూడు చింతల పల్లి మండలానికి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా, బుధవారం వారికి ప్రత్యేకంగా జెర్సీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చదువు మాత్రమే కాదు, క్రీడలు కూడా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కీలకమవుతాయి. క్రీడల్లో రాణించి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించి, మండలానికి మంచి పేరు తీసుకురావాలి అని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు గోపాల్ చారి, రాజేష్, మరియు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను అభినందిస్తూ, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు వారికి ప్రోత్సాహం అందించాలంటూ సమిష్టిగా హామీ ఇచ్చారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



ధరణి దరఖాస్తులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్

కొడంగల్, డిసెంబరు 18 (మేజర్ న్యూస్): కొడంగల్ తహసీల్దార్ కార్యాలయాన్ని తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ బుధవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి సంబంధించిన వివరాలను తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ధరణి ప్రక్రియ సక్రమంగా జరపాలన్నారు. రెవెన్యూ భూ సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ధరణి మోడ్యుల్‌లో ఉన్న అన్నీ రకాల దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారం, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## రేగడి మైలారంలో అధికారుల సందర్శన



బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18):

మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామంలో బుధవారం నాడు స్థానిక తహసిల్దార్ పద్మజ, ఎంపీడీవో వెంకన్న గౌడ్ తో కలిసి గ్రామంలోని పాఠశాల కిచెన్ షెడ్, అలాగే వంట సరుకులను పరిశీలించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పరిశీలించి, సర్వేకార్యక్రమానికి హాజరై ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు పంచాయతీ సెక్రటరీ లకు శనిర్దేశం చేశారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఎలాంటి అవకతవకలకు లేకుండా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి చంద్రప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం తదితర నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికి

# కాంగ్రెస్ హయంలో ఇందిరమ్మ ఇల్లు

**● యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్**



ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో కార్యదర్శి, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో డబుల్‌బెడ్ ఇండ్లకు నోచుకోని నిరుపేదలందరికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసి ఆదుకుంటుందని యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిల్లో భాగంగా ఇప్పటికే మహాలక్ష్మి పథకంతో మహిళలందరికి ఉచిత ఆర్టీసి బస్సు సౌకర్యం, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, చేయూత ద్వారా తెల్లరేషన్‌కార్డు కలిగిన పేదలందరికి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10లక్షల రూపాయల లోపు ఉచితవైద్యం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి బృహత్తర పథకాలను పకడ్బందీగా అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరో అడుగుముందుకేసి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్నా ప్రారంభించినట్లు దళపతిగౌడ్ వివరించారు. ఈ మేరకు పంచాయతి కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇర్విన్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరకాస్తు చేసుకున్నవారి నుండి వివరాలు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో పొందుపర్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామకమిటి గౌరవాధ్యక్షులు బొడ్డు యాదయ్య, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ఆంజనేయస్వామి ఆలయకమిటి చైర్మన్ పగడాల వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివగౌడ్ తదితరులతో కలిసి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు దళపతిగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకిచ్చిన లక్ష రూపాయల లోపు రుణమాఫీ పూర్తిగా అమలుకు నోచుకోక రైతుల పట్టాదారు పాసుబుక్కులు బ్యాంకుల్లోనే మిగిలిపోయాయని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ప్రజలకిచ్చిన హామిల్లో భాగంగా ఏక కాలంలో 2లక్షల రూపాయల లోపు రైతుల పంటరుణాలను పకడ్భందీగా అమలుచేసి ఇచ్చిన మాట నిలుపుకున్నట్లు తెలిపారు. అంతేగాకుండ మహిళా సాధికారతకు, నిరుద్యోగ యువతలో స్కిల్స్ పెంపు, ఉద్యోగాల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రజాపాలనలో దరకాస్తు చేసుకున్నవారందరు సర్వే అధికారులకు సహకరించి లబ్ధిపొందాలని దళపతిగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు దళపతిగౌడ్

# గ్రామపంచాయతీ సిబ్బంది అక్రమ అరెస్టులు దారుణం

**● సిఐటియు మండల కన్వీనర్ బాలరాజ్**



ధర్నా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

కందుకూరు, మేజర్ న్యూస్: (డిసెంబర్ 18) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ కల్పన చేస్తామని హామీ వారిని ఇచ్చి అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజు ఆరోపించారు. అక్రమ అరెస్టులకు నిరసనగా బుధవారం గ్రామపంచాయతీ సిబ్బంది బిల్ కలెక్టర్లు, కారోబార్లతో కలిసి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామపంచాయతీ సిబ్బందికి 18 వేల జీతం ఇస్తామని, మల్టీపర్పస్ వర్కస్ విధానాన్ని రద్దు చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి సంవత్సర కాలం గడుస్తున్న క్రమబద్ధీకరించకపోవడం హాస్యాస్పదమని అన్నారు. తమ హక్కుల కోసం చలో హైదరాబాద్ వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరోబార్లు బాలరాజ్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, హరికృష్ణ, శ్రీధర్, కార్మికులు జయమ్మ, మల్లమ్మ, నరసింహ, రాములు, జంగయ్య, సురేష్, శారదమ్మ, హంసమ్మ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుకు సంపూర్ణ సహకారం

**● కొల్కులపల్లి హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): సమాజంలో శాంతి వెల్లివిరిసేందుకు దోహదం చేసే భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. చెడును నియంత్రించి, మంచిని పెంచేందుకు ప్రతి ఒక్కరు భక్తిభావాలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో స్థానిక భట్టు రాంరెడ్డి, కాంతమ్మ దంపతుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి హాజరై మాజీ ఎంపిటిసి పంజుగుల జంగయ్యగౌడ్, గ్రామస్థులతో కలిసి పూజలు నిర్వహించారు. భట్టు రాంరెడ్డి, కాంతమ్మ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సొంత నిధులతో పాటు గ్రామస్థులు, దాతల సహకారంతో కొల్కులపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం, రామలింగేశ్వర ఆలయం, కనకదుర్గాదేవి, పోచమ్మ దేవత, మడేలయ్య, పెద్దమ్మతల్లి ఆలయాల పునఃనిర్మాణాలు, మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాబోవు రోజుల్లో ఆయా ఆలయాల వద్ద భక్తులకు కావాల్సిన వసతుల కల్పనతో పాటు మరింత అభివృద్ధి చేసేందుకు తోడ్పాటునందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు భట్టు విజేందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, నారాయణరెడ్డి, సిరిపురం వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, భక్తులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి పూజల్లో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి

## బషీర్ పార్థివ దేహానికి నివాళు అర్పించిన అందెల



బషీర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు18): మహేశ్వరం మండల బిజెపి మైనారిటీ మోర్చా సీనియర్ నాయకులు బషీర్ అనారోగ్య కారణంగా మరణించడంతో విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ బుధవారం బషీర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.. బషీర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూవారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఫరీద్, బిజెపి మండల అధికార ప్రతినిధి ఎల్లంపల్లి మల్లేష్, యువమోర్చా నాయకులు నరేష్, చింటూ, మైనారిటీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలో రాజ్ భవన్ బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



ర్యాలీలో పాల్గొన్న రాజు గొల్లూరి

మహేశ్వరం, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): దేశ సంపదను ఆర్థిక సమస్యలను మోసగిస్తున్న అదానిపై జెపీసి వేసి చట్టపరమైన విచారణ చేపట్టాలని ఏఐసీసీ నాయకుడు రాహుల్ గాంధీ పిలుపుమేరకు చలో రాజ్ భవన్ ర్యాలీకి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరు రాజు ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఇన్చార్జి దీపదాసు మున్షి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో యూత్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని చలో రాజభవన్ ర్యాలీని విజయవంతం చేసినట్లు రాజు గొల్లూరిఈ సందర్భంగా తెలిపారు.

## 17వ వార్డుల్లో హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించిన కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో ప్రధాన వీధుల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తామని మున్సిపల్ కౌన్సిలర్ ఉషారాణి స్పష్టం చేశారు. బుధవారం స్థానికంగా హైమాస్ట్ లైట్లను కౌన్సిలర్ ఉషారాణి ప్రారంభించారు. నార్సింగి మార్కెట్ యార్డు ప్రాంతంలో చాలా కాలంగా విద్యుత్ దీపాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, కౌన్సిలర్ దృష్టికి రాగా ఆమె మున్సిపల్ నిధుల నుంచి హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు. దీంతో అంధకారంలో ఉన్న మార్కెట్‌యార్డు, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు ఆవరణలో వెలుగులు నింపారు. దీంతో స్థానికులు కౌన్సిలర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు స్థానికులు మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడంలో కౌన్సిలర్ ఉషారాణి ముందుంటారని కొనియాడారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న కౌన్సిలర్ ఉషారాణి ఉండటం అదృష్టమని కొనియాడారు. అనంతరం కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంలో వెనుకడుగు వేసేది లేదన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వాటి పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ శ్రీకాంత్, రాజేష్, లోకేష్, కనకరాజు, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి నిలయం ఉద్యాన ఉత్సవం

- ఉద్యాన ఉత్సవం : ప్రజలకు పర్యావరణ పాఠాలు, ఆనందకర అనుభవం
- జాయింట్ సెక్రటరీ శ్యామ్యూల్ ప్రవీణ్ కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః ఈసారి రాష్ట్రపతి నిలయాన్ని పర్యావరణం మరియు ఆహ్లాదానికి కేంద్రముగా తీర్చిదిద్దుతున్నాం. ప్రజలకు విశిష్టమైన అనుభవాన్ని అందించడమే మా ప్రధాన లక్ష్యం, అని భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ శ్యామ్యూల్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే, రాష్ట్రపతి శీతాకాల విడిదిని ముగించుకొని తిరిగి వెళ్లిన అనంతరం కొద్ది రోజులు ప్రజల సందర్శనకు రాష్ట్రపతి నిలయం అందుబాటులోకి వస్తుంది. కానీ ఈసారి ప్రత్యేకంగా ఉద్యాన ఉత్సవం పేరుతో మరింత ఆకర్షణీయంగా మారుస్తున్నట్లు ఆయన వివరించారు.బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జాయింట్ సెక్రటరీ శ్యామ్యూల్ ప్రవీణ్ కుమార్, జిల్లా కలెక్టర్ గౌతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్యూల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ ఉద్యాన ఉత్సవం ప్రజలకు పర్యావరణంపై అవగాహన పెంచడానికి మరియు ఆనందాన్ని అందించడానికి ప్రత్యేకంగా రూపొందించబడిందని, పర్యావరణ అవగాహన కోసం స్టాల్స్, చిన్న కుటీరాలు, నర్సరీలు, గార్డెనింగ్ పాఠాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పిల్లలకు ప్లే ఏరియా, చిరుతిండ్ల స్టాల్స్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు పర్యావరణం అనుభూతిని అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అగ్రికల్చర్ అథారిటీ ఇనిస్టిట్యూట్, సాంస్కృతిక




శాఖ, టూరిజం శాఖల సమన్వయంతో ఉద్యాన ఉత్సవాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నారు. త్రాగునీరు, అంబులెన్స్, మొబైల్ టాయిలెట్లు, రవాణా వంటి మౌళిక వసతులను సమకూర్చి, ప్రతి సందర్శకుడికి స్మరణీయ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టనున్నారు.ఈ కార్యక్రమం ప్రజలకు పర్యావరణం, వ్యవసాయం, మరియు పర్యాటకంపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలుస్తుందని, తద్వారా సందర్శకుల హృదయా లలో నిలిచిపోయే కార్యక్రమంగా మలచబడుతుందని జాయింట్ సెక్రటరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అగ్రికల్చర్ సరవనన్ రాజ్, జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, డీఈఓ విజయ కుమారి, హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యాన ఉత్సవం ప్రజల అనుభవాల్ని మధురంగా మార్చే అవకాశం కల్పిస్తుందని వారు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు ఇంటర్నెట్ ఇబ్బందులు

- నెట్ వర్క్, సర్వస్ సమస్యతో ఆరు గ్రామాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పంచాయతీ కార్యదర్శులు
- ఈనెల 31వరకు పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి ఆదేశాలు

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18 ):ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి ప్రభుత్వం ఆయా గ్రామాల్లో సర్వే పనులను ప్రారంభించింది. ఈనెల 31వ తేదీ లోగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలు అందించాలని మండలపరిషత్ అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఈ సర్వే తాండూరు మండల పరిధిలోని 33 గ్రామపంచాయతీలు, 8అనుబంధ గ్రామాల్లో ఈ సర్వే ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు గత రెండు రోజుల క్రితం ప్రారంభించారు. బుధవారం తాండూరు మండల పరిధిలోని అంతారం గ్రామపంచాయతీలో కార్యదర్శి సత్యనారాయణరెడ్డి సర్వే కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా, మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీల్లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించగా, 14,243 కుటుంబాలను గుర్తించారు. అట్టి కుటుంబాల్లో ఇళ్లు లేని లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారనే విషయాలపై పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో లబ్ధిదారులను గుర్తిస్తున్నారు. తాండూరు మండలంలో46వేల జనాభా ఉంది. వీరిలో 14,243 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. అట్టి కుటుంబాల నుంచి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టారు.మంగళవారం సర్వే ప్రారంభం కాగా, ఇంటర్నెట్ ఇక్కట్లతో కేవలం 108 కుటుంబాలనే సర్వే చేపట్టారు. వీరిలో36కుటుంబాలను అర్హులుగా గుర్తించారు. ఇదిలా ఉండగా, మండల పరిధిలోని అంతారం, ఓగీపూర్, చెంగోల్, గుండ్లమడుగుతండా,ఉద్దండాపూర్, సంకిరెడ్డిపల్లి, గోనూరు



గ్రామాల్లో సర్వే చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో వెళ్లి మొబైల్ యాప్ ద్వారా సర్వే ప్రారంభించగా, ఇంటర్నెట్ సమస్య తలెత్తుతుంది. ప్రతిరోజు 30 కుటుంబాలను సర్వే చేసి మొబైల్ యాప్ ద్వారా వివరాలునమోదు చేయాలని ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సర్వేను ఈనెల 31న పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రోజుకు 30 కుటుంబాలను సర్వే చేసే ప్రొఫార్మాతో పంచాయతీ కార్యదర్శులు మొబైల్ యాప్-ద్వారా నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అర్హులు ఎవరనేది పంచాయతీ కార్యదర్శులే తేల్చాలని ప్రభుత్వం సూచించడంతో వారికి తలనొప్పిగా మారిందని వారు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని సరిహద్దు గ్రామాల్లో మొబైల్ నెట్వర్క్ ఉండకపోవడం, యాప్లో సర్వర్ డౌన్లోడ్ కాకపోవడంతో రోజుకు 8 నుంచి 10 కుటుంబాలు మాత్ర గ్రామాల్లో మొబైల్ నెట్వర్క్ ఉండకపోవడం, యాప్లో సర్వర్ డౌన్లోడ్ కాకపోవడంతో రోజుకు 8 నుంచి 10 కుటుంబాలు మాత్రమే సర్వే చేయగలుగుతున్నామని పలువురు కార్యదర్శులు పేర్కొన్నారు. మారుమూల గ్రామాల్లో సర్వేకు ఇంటర్నెట్ సమస్య తలెత్తి0దని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బొంరాస్ పేట్, దుద్యాల్ మండలాలోని

# సిఎం బ్రేక్ ఫాస్ట్ ప్రారంభం

బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః హరే రామ హరే కృష్ణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని బొంరాస్ పేట్, దుద్యాల్ మండలాల్లోని పలు గ్రామాల పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఎంఈఓ లు హరిలాల్, విజయరామారావు, మండల అధ్యక్షుడు నరసింహులు గౌడ్, హౌటీ శేఖర్, లతో కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార విందు కార్యక్రమాన్ని మండల కేంద్రమైన బొంరాస్ పేట్, మెట్ల కుంట తుంకిమెట్ల, నాందర్పూర్,ఏర్పుమల్ల చౌదర్పల్లి, దుద్యాల్, పోలేపల్లి హకీంపేట్ కుదురుమళ్ళ చిల్మూర్ మైలరం, ఆలేడు నాస్కల్ పల్లి, తదితర గ్రామాలలో ఆయన హట హస్యంగా ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పైలెట్ ప్రాజెక్టుగా మొదటగా తన నియోజకవర్గాన్ని ఎంచుకొని, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలని ఉద్దేశంతో అందులో భాగంగా కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు అన్నది ముఖ్యమంత్రి కల అని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రతి విద్యార్థి విద్యపై దృష్టి పెట్టి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే సాధించలేనిది



ఏమి లేదంటూ ఇతవు పలికారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వస్తుందని పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు కాకుండా, ప్రభుత్వ పాఠశాలలా బాట కొట్టాలని ప్రభుత్వ పాఠశాలలో పెద్ద ఎత్తున చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ చైర్మన్ జయకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంచంద్ర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మాజీ వయసు ఎంపీపీ దేశ నాయక్, శాలివాహన మండల అధ్యక్షుడు కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పపడి పూజ

- మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పూజ
- పెద్ద ఎత్తున హాజరైన స్వాములు, పలువురు



పూజలో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే పైలెట్

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో బుధవారం నాడు అయ్యప్ప స్వామి వారి మహా పడి పూజ కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ మహా పడి పూజ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది కొన్నేళ్ల నుండి రోహిత్ రెడ్డి శ్రీ అయ్యప్ప స్వామి వారి పూజ కార్యక్రమం చేపడుతున్నారు. గత ఏడాది అధికారంలో ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పెద్ద ఎత్తున మహా యజ్ఞం నిర్వహించారు. ఆ యజ్ఞం కు దేశం లోని నాలుగు మూలల నుండి వేద పండితులు హాజరైనారు. ఈ అయ్యప్ప స్వామి మహా పడి పూజను కూడా ఘనంగా నిర్వహించారు. ఈ అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం లో తనతో పాటు తన సతీమణి ఆర్తిరెడ్డి ఇతర కుటుంబ సభ్యులు కూర్చున్నారు. ఈ పూజ కార్యక్రమం కు తాండూరు టౌన్ తో పాటు తాండూరు, పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, కోట్ పల్లీ, తదితరప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు, బి ఆర్ ఎస్, కాంగ్రెస్, బీజేపీ, తదితర పార్టీ లకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో హాజరైనారు స్వాములు తీర్థ ప్రసాదాలు, అందజేశారు పూజ కార్యక్రమం కు ప్రతి ఒక్కరికి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, తో పాటు ఆయన తండ్రి విట్టల్ రెడ్డి లు ధన్యవాదములు తెలిపారు.



స్వాములకు భోజనం వడ్డిస్తున్న పైలెట్

## ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి

# సర్వే వేగవంతం చేయాలి

- ఎంపిడిఓ వెంకన్న గౌడ్



బొంరాస్ పేట్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టగా చేపట్టిన ఇందిరమ్మ ఇలా ఇంటింటి సర్వే వేగవంతం చేయాలని ఎంపీడీవో వెంకన్న గౌడ్ అన్నారు. బుధవారం నాడు ఎంపీఓ మహేష్ కుమార్ తో కలిసి పర్యటించారు. మొబైల్ యూత్ ద్వారా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వేను పరిశీలించారు. సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా మొబైల్ యాప్ లో నిక్షిప్తం చేయాలని సెక్రటరీ నాగరాజుకు సూచించారు. వివిధ గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రటరీలను ఉద్దేశించి తప్పులు దొర్లకుంట సర్వే నిర్వహించాలని పత్రిక ముఖంగా ఆయా గ్రామాల సెక్రటరీలను ఎంపీడీవో ఆదేశించారు.

# డీఎస్సీ2024 ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి

### –టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మునీర్‌పాషా




చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 18) ః డీఎస్సీ–2024 ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలని టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మునీర్‌పాషా అన్నారు. చేవెళ్ల మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ కౌకుంట్ల, ఆలూర్ బాలుర, ఆలూర్ బాలికల, ఖానాపూర్, యూపీఎస్ ఈర్లపల్లి, దేవరంపల్లి, రేగడిఘనాపూర్, ఆలూర్ ఉర్దు, వెంకన్నగూడ పాఠశాలలో బుధవారం టీయూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2024 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు ప్రభుత్వం జీతాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అక్టోబర్ 10న డీఎస్సీ నిర్వహించి పరీక్ష ఫలితాలు విడుదల చేసి ఉపాధ్యాయులను నియమించిందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని, మూడు నెలలు గడుస్తున్న ఉపాధ్యాయులకు వేతనాలు అందలేదని, కొత్త జీతాలు అందుకున్న ఆనందం ఇకా వారి కల్లల్లో కనిపించడం లేదన్నారు. ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించి వారి ఆర్థిక సమస్య పరిష్కరించాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వం పాత బకాయి ఉన్నటువంటి 4డీఏలను వెంటనే మంజూరు చేయాలన్నారు. జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, మెడికల్‌బిల్లులకు సంబంధించిన డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్షకార్యదర్శులు దయానందం, శివానందం, శంకర్‌పల్లి మండల అధ్యక్షులు అంజయ్య తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ హాయంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### – ఏఎమ్‌సి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు



ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో గుర్రం కేశవులు, వార్డు అధికారులు

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని చంద్రాయన్‌పల్లి తాండలో బుధవారం మున్సిపల్ వార్డు అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వేలో గుర్రం కేశవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లులేని నిరుపేదలను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుతవం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిందని, ప్రజాపాలనలో ఈ పథకానికి దరకాస్తు చేసుకున్నవారందరు సర్వే అధికారులకు తమ వివరాలు అందజేసి లబ్ధిపొందాలని కోరారు.

ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తొలుత అర్హులైన నిరుపేదల లబ్ధిదారులకు వర్తింపజేస్తారని గుర్రం కేశవులు తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండ నాయకులు రాగ్య నాయక్, శ్రీను నాయక్, మున్సిపల్ సిబ్బంది పర్వతాలు, మహబూబ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ పుణ్యకార్యం

### – నందిగామ పూర్వపు సి.ఐ రామయ్య



సి.ఐ రామయ్యను సత్కరిస్తున్న ఆలయకమిటి సభ్యులు మాలధారణ భక్తులు

నందిగామ, మేజర్‌న్యూస్(డిసెంబర్ 18): అయ్యప్ప మాలధారణ చేపట్టిన భక్తులకు అన్నప్రసాద వితరణగావించడం పుణ్యకార్యమని నందిగామ పూర్వపు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ప్రస్తుత హైద్రాబాద్ బేగంపేట్ సి.ఐ సిహెచ్ రామయ్య అన్నారు. మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ చేసే అవకాశం దక్కడం ఆనందంగా వుందని ఆయన పేర్కొన్నారు. నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయంలో మాలధారణ చేపట్టిన భక్తులకు బుధవారం నందిగామ పోలీస్ స్టేషన్లో సి.ఐ గా పనిచేసి ప్రస్తుతం హైద్రాబాద్ బేగంపేట్ సి.ఐగా పనిచేస్తున్న సిహెచ్ రామయ్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు దేవాలయానికి కుటుంబ సమేతంగా హాజరైన ఆయన మాలధారణ భక్తులు, ఆలయకమిటి సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయకమిటీ ఆధ్వర్యంలో సి.ఐ రామయ్యను శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు నందిగామ సి.ఐ ప్రసాద్, ఆలయకమిటీ సభ్యులు హరిజీవన్, బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్, నందిగామ మాజీ ఎంపిటిసి కూమారస్వామిగౌడ్, మండల బీసీ సంఘం అధ్యక్షులు తుమ్మల నర్సింహ్మాయాదవ్, ఆలయ పూజారి షణ్ముఖం, మాజీ ఉప సర్పంచ్ చించేటి కృష్ణ, నాయకులు, మాలధారణ భక్తులు బి. క్రిష్ణ, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- బిజెపి నేత మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి




ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు వినియోగించుకోవాలి.

బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 18):

సామాజికవేత్తలు ఏర్పాటు చేసే ఉచిత వైద్య సేవలను పేద ప్రజలు వినియోగించుకోవాలని భారతీయ జనతా పార్టీ మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముద్రాజ్ ఆధ్వర్యంలో జరిగిన మెడికల్ క్యాంపును భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెక్క ఆడితే కానీ డొక్కాడని ఎంతోమంది పేదలు మన రాష్ట్రంలో ఉన్నారని అలాంటి వారందరికీ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,నాయకులు చవ్వా శ్రవణ్ కుమార్, విజయ్ కుమార్, రాజేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు : యూసుఫ్ ఖాద్రి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):మైనారి టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇందిరమ్మ మహిళా శక్తి పథకం క్రింద ఉచిత కుట్టు మిష న్లు అందిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ యూసుఫ్ ఖాద్రి తెలిపారు. ఈ నెల 31 వరకు మైనారిటీ మహిళలు ముస్లిం, సిక్కులు, భుద్దిస్ట్, జైన్స్, పార్శి కులాలకు చెందిన వారు ఆన్లైన్లో (టిజిఓబి -ఎంఎంఎస్. సిజిజి. జిఓవి. ఇన్) ద్వార అప్లికేషను చేసుకొని, అప్లికేషను హార్డ్ కాపీ జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయములో అందజేయాలన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అందేల శ్రీరాములు యాదవ్



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయిన బాధితురాలను పరామర్శించిన అందెల.

బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 18): బాలాజీ నగర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయినా బాధితురాలని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పరమర్శించారు.మహేశ్వరం నియోజకవర్గ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ లో నివాసం ఉంటున్న ముదిగొండ రాములు కూతురు లక్ష్మి ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వెలవడయినా ఇంట్లో ఉన్న ఆహార ధాన్యాలు ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇట్టి విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజ కవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ సంఘటన స్థలాన్ని చేరుకొని దగ్ధమైన ఇంటిని సందర్శించారు. అనంతరం శ్రీరాములు బాధిత లక్ష్మిని పరామర్శించి మనోధైర్యాన్ని అందించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు బడంగ్పేట్ గ్రామం మాజీ సర్పంచ్ నడికుడు యాదగిరి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు శ్రావణ్ కుమార్ యాదవ్, రాజకుమార్ సతీష్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండ మధ్యం, గుట్కా విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### – కడ్తాల్ సి.ఐ శివప్రసాద్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కిరాణాషాపులు, దాబాలు, హోటల్లలో మద్యం విక్రయాలు జరిపినా, గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచినా చట్టప్రకారం చర్యలు తప్పవని కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ హెచ్చరించారు. ప్రజా జీవనానికి విఘాతం కలిగించేవారిపై పోలీసుశాఖ ఉక్కుపాదం మోపుతుందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో బుధవారం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వివిధ పోలీస్‌స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, పోలీసులతో సి.ఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో కిరాణాషాపులు, ఫామ్‌హౌజ్‌లు, హోటల్లలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా గుట్కా ప్యాకెట్లు కలిగివున్న నాలుగు కిరాణా షాపుల యజమానులపై ఎక్సైజ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా కిరాణా షాప్ యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం సరఫరా చేసినా, గుట్కా ప్యాకెట్ నిల్వవుంచినా చట్టపరమైన చర్యలు తీసుకొనడం జరుగుతుందని హెచ్చరించారు. ఫామ్‌హౌజ్‌లు, హోటల్లలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్‌స్టేషన్ల ఎస్.ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక సర్వే ప్రారంభం


ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో అధికారులు, ప్రజాప్రతినిధులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 18 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అధికారులు ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను అధికారులు సేకరించారు. మెట్లకుంట, తుంకిమెట్ల, కొత్తూర్, బొంరాస్‌పేట్, ఏర్పుమళ్ల, రేగడిమైలారం గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు, ప్రజాప్రతినిధులు సర్వే నిర్వహించారు. ఏర్పుమళ్ల గ్రామంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి సర్వేను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్, సీనియర్ నాయకులు కిష్టప్ప, నర్సిములు, దోమ వెంకటయ్య, ఎం.వెంకటయ్య, మెట్లకుంట పంచాయతీ కార్యదర్శి సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

**★ ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలి ఎంపీడీవో వెంకన్నగౌడ్**

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని ఎంపీడీవో వెంకన్నగౌడ్ అన్నారు. బుధవారం ఎంపీవో మహేశ్‌కుమార్‌తో కలిసి బొంరాస్‌పేట్ మండలంలో కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా వివరాలను నమోదు చేయాలన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల్లో పెరుగుతున్న ఆందోళన

● రాష్ట్రంలో ముగ్గురు ఉద్యోగుల మృతి

● 9వ రోజుకి చేరుకున్న సమ్మె ● ప్రైవేట్ స్కూళ్ల మద్దతు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): జిల్లాలో సమగ్ర శిక్ష అభియాన్ పథకం ఉద్యోగుల సమ్మె ఉధృతంగా కొనసాగుతోంది. బుధవారానికి వీరి సమ్మె 9వ రోజుకు చేరుకుంది. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష అభియాన్ జేఏసీ 9వ రోజు నిరవధిక సమ్మెను నిర్వహించింది. ఈ సమ్మెలో పాల్గొంటున్న ఉద్యోగుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ముగ్గురు ఉద్యోగులు గుండె పోటుతో మృతి చెందటంతో ఈ ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ఈ దీక్షలో పాల్గొన్న జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు మృతులకు రెండు నిమిషాల మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. ఈ నేపధ్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు. అలాగే, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్లు మద్దతు ప్రకటించాయి. అందులో భాగంగా, పలువురు నాయకులు ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఉద్యోగుల సమ్మె మూలంగా మా పనులు ఆగిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తూ, సమస్యలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు దీక్షా శిబిరం లోని ఉద్దుగులనుద్దేశించి ప్రసంగించారు. వారి అభిప్రాయాలు ఇలా:

**పనులు సాగటం లేదు: రామేశ్వర్ రెడ్డి** టి.ఆర్.ఎస్. యం.ఏ జిల్లా అధ్యక్షుడు కే. రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఎం.ఆర్సీలో సిబ్బంది లేకపోవడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఉద్యోగుల డిమాండ్లు ప్రభుత్వానికి పెద్ద భారం కావు అన్నారు.

**సమ్మె ప్రభావం చూపుతోంది: బి.ఆంజనేయులు** టి.ఆర్.ఎస్. యం.ఏ




ఉపాధ్యక్షుడు బి. ఆంజనేయులు మాట్లాడుతూ, సమ్మె విద్యా వ్యవస్థ పనులపై ప్రభావం చూపుతున్నదన్నారు. అయినా, ఇది చాలా ముఖ్యమైనదని దీనిని పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.

**సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మెను కొనసాగించాలి: వినోద్ జాదవ్**

టి.ఆర్.ఎస్.ఎం.ఏ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు వినోద్ జాదవ్ మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను మరింత ఉత్సాహంగా కొనసాగించాలన్నారు. మధ్యలో విరమించకూడదన్నారు. టి.పి.యూ.ఎస్ మేడ్చల్ జిల్లా నాయకుడు ఎన్. రాజకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈ సమ్మెను జిల్లా విద్యా శాఖ అధికారులు అర్థం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు మా సంఘం పూర్తి మద్దతు ఇస్తున్నదన్నారు. ఈ నిరవధిక సమ్మెలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఫణి, ఉపాధ్యక్షులు దేదీప్య, కోశాధికారి మల్లేష్, ఎం.ఐ.ఎస్ ఇంద్ర, సీఆర్పీ కృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్ సుధారాణి, ఐఈఆర్పీ జగదీష్, పిటిఐ నిర్మల, మెసెంజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అల్పాహారం ప్రారంభం


విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి తదితరులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 18 (మేజర్‌న్యూస్): హరే రామ, హరే క్రిష్ణ ట్రస్టు ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల్లోని పాఠశాలల్లో అల్పాహారం కార్యక్రమాన్ని బుధవారం ఎంఈవో హరిలాల్, విజయరామారావుతో కలిసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి ప్రారంభించారు. బొంరాస్‌పేట్, మెట్లకుంట, తుంకిమెట్ల, నాందర్‌పూర్, ఏర్పుమళ్ల, చౌదర్‌పల్లి, దుద్యాల్, పోలెపల్లి, హకీంపేట్, కుదరుమళ్ల, చిలుముల్‌మైలారం, ఆలేడ్, నాస్కన్‌పల్లి తదితర పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించడం హర్షనీయం అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మాజీ వైస్ ఎంపీపీ దేశ్యనాయక్, శాలివాహన మండల అధ్యక్షుడు కిష్టప్ప తదితరులుఉ పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులనే గుర్తించాలి

● హౌసింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గృహాల కేటాయింపు సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించేందుకు, అర్హులైన లబ్ధిదారులను మాత్రమే గుర్తించాలని తెలంగాణ హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నిజాంపేట మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీలో అదనపు కలెక్టర్ రాధిక గుప్త తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. అలాగే, దరఖాస్తుదారుల ఇళ్లను స్వయంగా సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులుగా గుర్తించిన మహిళలకు గృహాలను అందజేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ సాబేర్ అలీ, మున్సిపల్ మేనేజర్ పవన్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ రమేష్, హౌసింగ్ డిప్యూటీ ఈఈ పి. భగవంత్ రావు, సర్వేయర్లు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి పారదర్శకతతో నిర్వహించడం ద్వారా పథకం లక్ష్యాలను సఫలీకృతం చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

## పాలేపల్లి, ఐయినాపూర్ గ్రామంలో ఇందిరమ్మ సర్వే ఇండ్ల పరిశీలన

● ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలలో ఇందిరమ్మ ఇండ్ల వివారాలలో గత మూడు రోజుల నుంచి మొదలు కాబడి 36 లాగిన్లతో అందరు పంచాయత్ కార్యదర్శిలు, గ్రామప ంచాయతీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, మండల్ పరిషత్ సిబ్బంది సహకారంతో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను వారికి ఉన్నటువంటి ఇంటి వనరుల సంబంధించిన వివరాలు నమోదు చేయబడుచున్నది. అందులో భాగంగా బుధవారం, నాడు అయినాపూర్, పాలేపల్లి లో విచారణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు సంతోషి, నరేందర్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ జయమ్మ పాలుగొన్నారు.

## నిప్పు తగిలి కంది పంట దగ్ధం

● ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నరైతన్న



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): ప్రమాదవశాత్తు నిప్పు తగిలి కంది పంట దగ్ధమైన సంఘటన పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలో ఊటుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం... ఊటుపల్లి గ్రామానికి చెందిన బండి నరసయ్య తన రెండెకరాల పొలంలో సాగు చేసిన కంది పంటకు అనుకోకుండా నిప్పు తగిలి కంది పంట మొత్తం దగ్ధమైనట్లు తెలిపారు. అప్పులు తెచ్చి మరి సాగుచేసిన కంది పంట దగ్ధం కావడంతో రైతు కన్నీరు మున్నీరయ్యారు. రెండు ఎకరాల్లో సాగుచేసిన కంది పంట పూర్తిగా దగ్ధం కావడంతో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు, పంట కోసం తీసుకొచ్చిన అప్పు తిరిగి చెల్లించే మార్గం లేదని, కావున తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## బయాలజీ టాలెంట్ టెస్ట్‌లో దోమ విద్యార్థికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి జి. హరీష్ కుమార్ జిల్లా స్థాయి వికారాబాద్ లో నిర్వహించిన బయాలజీ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి పొందారు. ఈ సందర్భంగాప్రోత్సహించిన బయాలజీ ఉపాధ్యాయులు మల్లేశం, శ్రీదేవి గార్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్, అభినం దించారు. విద్యార్థి హరీష్ ను రాష్ట్రస్థాయిలో బహుమతి గెలుచుకోవాలని ఆకాంక్షించారు.

# ఇసుక వ్యాపారుల చూపు ఖాంజాపూర్ కాగ్నానది వైపు

- తెల్లటి కలర్, సన్నటి ఇసుకతో విపరీతమైన డిమాండ్
- నెంబర్లు, ఫిట్ నెస్ లేని ట్రాక్టర్లు

నడుస్తున్న పట్టించుకోని అధికారులు





తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః తాండూరు మండలం ఖాంజాపూర్ కాగ్నానదిలో లభించే సన్నటి, తెల్లటి ఇసుక రావడంతో వ్యాపారుల కన్ను పడింది. ఎలాగైనా కాగ్నానదిని తోడేసే ప్రయత్నంలో మామూళ్లు ఇచ్చుకుని అభివృద్ధి పనుల పేరిట పర్మిట్లు పొందుతున్నారు. అభివృద్ధి పనుల పేరుతో కొనసాగుతున్న ఇసుక దందా ఖాంజాపూర్లో జోరుగా సాగింది. గతంలో ఖాంజాపూర్ ఇసుక అంటే వద్దే వద్దూ అంటూ, నల్లటి ఇసుక తక్కువ ధరకు విక్రయించే వారు. ప్రస్తుతం సన్నటి ఇసుక భారీ వర్షాల వల్ల కొట్టుకు రావడంతో కాగ్నానది కళకళలాడుతుంది. ఇసుక ఖాంజాపూర్లో ఉన్నట్లు తాండూరు ప్రాంతంలో ఇసుక వ్యాపారం కొనసాగించే వారు అంతా ఖాంజాపూర్లో తిష్ఠవేసేందుకు గ్రామస్తులను మచ్చిక చేసుకుంటున్నారు. అనుమతి పొందిన వారంతా ఖాంజాపూర్ వాసులతో కలిసి ఉంటేనే ఇసుక తరలింపుకు ఈజీగా ఉంటుందని భావిస్తున్నారు. గత కొన్ని రోజుల నుంచి తాండూరులో ఖాంజాపూర్ ఇసుక పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాల వద్ద డంప్ చేస్తున్నారు. ఏ ఇళ్లు నిర్మించినా ఖాంజాపూర్ ఇసుకతో కనిపిస్తుంది. తెల్లటి ఇసుక జల్లెడ పట్టకుండా నేరుగా నిర్మాణాలకు అనుకూలంగా ఉండడంతో డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా చేసుకుని పాడుబడ్డ ట్రాక్టర్లు. నెంబర్లు లేని ట్రాక్టర్లు, ఫిట్నెస్ లేని ట్రాక్టర్లతో ఇసుక రవాణా సాగిస్తున్నారు. ఎప్పుడు ఎక్కడా ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పాత ట్రాక్టర్లకు ఎప్పటికప్పుడు నెంబర్లతో కూడిన స్టిక్కర్లను తీసుకవచ్చి పోలీసులు, మైన్స్, రెవెన్యూ అధికారులు తనిఖీలకు వస్తున్నారని తెలిసిన వెంటనే నెంబర్లు అతికిస్తున్నారు. అయినా కూడా ఆర్టీఏ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని కొందరు వ్యాపారులు ఎర్కొంటున్నారు. ఇసుక తరలించేందుకు నేతల చుట్టూ వ్యాపారులు ప్రదక్షణలు చేస్తున్నారు. మరోవైపు తాండూరు తహసీల్దార్ కార్యాలయంలో ఇసుక వ్యాపారులు రాత్రివేళల్లో అనుమతులు పొందేందుకు పడిగాపులు కాస్తున్నారు. గత రెండు రోజుల క్రితం రెవెన్యూ సిబ్బందికి ఓ ఇసుక వ్యాపారి అనుమతులు ఇస్తారా.. లేక కాళ్లు మొక్కాలా అంటూ ఫోన్లో చిత్రీకరిస్తూ వ్యవహరించినట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా ఆర్టీఏ అధికారులు నెంబర్లు. ఫిట్ నెస్ లేని ట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటారా లేదా అని వేచిచూడాలి. మరోవైపు మైన్స్ అధికారులు కార్యాలయానికే పరిమితం అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇసుక వ్యవహారం గనులశాఖకు వస్తుందని ఒక అధికారి పేర్కొంటుండగా పోలీసులు పట్టించుకుంటారని మరోశాఖ అధికారులు చెప్తుండగా రెవెన్యూ అధికారులలో సిబ్బంది లేక ఏం చేయలేకపోతున్నానుని అందరు చేతులెత్తేయడం వల్లనే ఇసుక వ్యాపారం జోరుగా కొనసాగుతుందని పలువురు పెదవి విరుచుకుంటున్నారు.

# పలు డివిషన్లో అభివృద్ధి

## పనులను ప్రారంభించిన మేయర్




బాలాపూర్ మేజర్ న్యూస్( డిసెంబర్ 18):బడంగ్పేట్ కార్పొరేషన్లోని వివిధ డివిజన్లో అభివృద్ధి పనులు కార్పొరేషన్ మేయర్ ప్రారంభించారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్లోని అరవింద్ నగర్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులను అదేవిధంగా 20వ డివిజన్లోనీ శ్రీవిద్య టౌన్షిప్ కాలనీలో సిసి రోడ్ నిర్మాణ పనులను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రామిడి కవితా రామిరెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు బోయపల్లి రాఘువేందర్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సమరసింహారెడ్డి,లక్కి శెట్టి, మనోహర్, గోపాల్, మిట్టు, గుర్రం లక్ష్మారెడ్డి, జిల్లా రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.



# పీర్జాదిగూడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## రూ.3.17 కోట్ల నిధులతో పనులు ప్రారంభం



మేడిపల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః పీర్జాదిగూడ నగరపాలక సంస్థలోని పలు డివిజన్ల 2,3,5,6,14 లలో రూ.3.17 కోట్ల నిధులతో డ్రైనేజీ, సిసి రోడ్లు అభివృద్ధి పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవం కార్యక్రమాలు బుధవారం నగర మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలి పెద్ది సుధీర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ పీర్జాదిగూడ కార్పొరేషన్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, మహిళ నేతలు కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వర్సెస్ బి ఆర్ ఎస్ మాటల యుద్ధం..



కొద్దిసేపు వేడిక్కిన రాజకీయం

కాంగ్రెస్ కార్యకర్తల జోలికోస్తే తాటతీస్తామని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్లో సిసి రోడ్డు శంకుస్థపన సమయంలో స్థానిక బీఆర్ఎస్ కార్పొరేటర్ కొల్తూరి మహేష్ కి కాంగ్రెస్ శ్రేణులకు మాటల యుద్ధం సాగింది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరుకావడంతో బీఆర్ఎస్ నాయకులు జై మల్లన్న.. నినాదాలు చేయడంతో కాసేపు ఉద్రిక్త వాతవరణం నెలకొంది.అక్కడే ఉన్న మేడ్చల్ శాసన సభ్యుడు చామకూర మల్లారెడ్డి జోక్యం చేసుకోని ఇరువర్గాల నాయకులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం తోటకూర వజ్రేష్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏవరైనా సరే కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# మొదల్లగూడలో సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న శంషాబాద్ డిసిపి రాజేష్

నందిగామ, మేజర్‌న్యూస్(డిసెంబర్ 18):

నందిగామ మండలం మొదల్ల గూడ గ్రామంలో బుధవారం నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంషాబాద్ డిసిపి రాజేష్ హాజరై మాట్లాడుతూ ప్రజలంతా సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలని కోరారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఆధార్, ఓటిపి తదితర వివరాలు బయటివ్యక్తులకు షేర్ చేయరాదని, ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియాతో పాటు కస్టమర్ కేర్ పేరుచెప్పి,, అదేవిధంగా ఫోన్‌లో ఫేక్ యాప్‌లు క్రియేట్ చేసి మోసాలకు పాల్పడుతున్నట్లు, అలాంటి వారిపట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండాలని కోరారు. ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్‌చేసి తెలిపితే పోలీసుశాఖ వెంటనే బాధితులకు న్యాయం చేసేలా చూస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నందిగామ సి.ఐ ప్రసాద్, పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు, నాయకులు, గ్రామస్తులు

# గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



గంజాయి చాక్లెట్లు

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద, అక్రమంగా గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం పోచారం ఐటి కారిడార్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం: బీహార్‌కు



పట్టుబడ్డ వ్యక్తులు

చెందిన రామ్ నారాయణ్ మరియు కిషోర్ కుమార్ అనే వ్యక్తులు, స్థానిక సంస్కృతి టౌన్‌షిప్ రోడ్డులో ఉన్న టీ స్టాల్ నడుపుతూ పరిసర ప్రాంత కార్మికులకు గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తక్షణమే చర్య తీసుకున్నారు. విచారణలో వారు గంజాయి చాక్లెట్లను అత్యధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అంగీకరించారు.

**పోలీసులు స్వాధీనం చేసుకున్నవి :**

1190 గ్రాముల గంజాయి, 230 గంజాయి చాక్లెట్లుకేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ రాజు వర్మ తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు ఎలాంటి తావు ఇవ్వబోమని ఆయన స్పష్టం చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# విద్యార్థులు పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి

● చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి




విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18):** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం చైర్మన్ సందర్శించి పాఠశాలలో మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు చైర్మన్ మాట్లాడుతూ... విద్యార్థుల భవితను నిర్ణయి



మౌలిక సదుపాయాల గురించి తెలుసుకుంటున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ంచేది తరగతి గదులేనని, నాణ్యమైన విద్యను అందించి ఉన్నతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. పాఠశాలలో ఏవైన సమస్యలు ఉంటే మున్సిపాలిటీ దృష్టికి తీసుకవస్తే సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలల అభ్యునతికి మున్సిపాలిటీ నుండి పూర్తి సహకారం ఎల్లప్పుడు ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులతో కలసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

● ఎంపీడీవో రామకృష్ణ నాయక్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో రామకృష్ణ నాయక్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని పీరంపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చెప్పారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజీవ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శబరికి బయలుదేరిన అయ్యప్పస్వాములు



శబరికి బయలుదేరి వెళ్తున్న అయ్యప్పస్వాములు

కొడంగల్, డిసెంబరు 18 (మేజర్ న్యూస్): అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు బుధవారం శబరికి బయలుదేరి వెళ్లారు. 41 రోజుల పాటు దీక్షల అనంతరం కొడంగల్ పట్టణంలోని అయ్యప్ప సన్నిధానంలో గురుస్వాములు ఉమాపతిగౌడ్, మధు, వెంకటయ్య, గోపాల్, బుక్కరాజు ఆధ్వర్యంలో స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొడంగల్ పట్టణానికి చెందిన పాత్రికేయులు పృథ్వీరాజ్ అయ్యప్పస్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం ఇరు ముడులతో అయ్యప్పనామ స్మరణతో ప్రత్యేక వాహనంలో శబరికి తరలి వెళ్లారు.

# పేద కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు

● మండల కాంగ్రెస్ నాయకులు చాకల్ పల్లి శేఖర్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్,గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేశ్వరి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులయ్యే అర్హులను గుర్తించడానికి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు శేఖర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగాంగా తెలంగాణ వ్యాప్తంగా సొంత స్థలం ఉన్న వారి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఇల్లు లేని పేదలకు స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అంతేకాకుండా లబ్ధిదారులు దారిద్ర్య రేఖకు దిగువన ఉండి ఉండి రేషన్ కార్డ్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని అన్నారు. లబ్ధిదారులు గ్రామంలో నివసించడం లేదా మున్సిపాలిటీ పరిధిలోని వారై ఉండాలని గ్రామ ప్రజలకు సూచించారు.

# శరణు ఘోషలతో మారుమోగిన కుల్కచర్ల ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)అయ్యప్ప స్వాముల శరణు ఘోషలతో,భక్తి కీర్తనలతో కుల్కచర్ల మారుమోగింది. కుల్కచర్ల మండల కేంద్రంలోని బుధవారం అయ్యప్ప కొండపై అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో గురుస్వాములు అంగడి ఈశ్వరయ్య, సుంకరి సతీష్, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు పట్లోళ్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో అమ్మవారికి, అయ్యప్ప స్వామికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించి పదునెనిమిది మెట్ల పడిపూజను ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప నామ నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. అయ్యప్ప భజన పాటలు,భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం అయ్యప్ప స్వాములు,భక్తులకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్




కొడంగల్, డిసెంబరు 18 (మేజర్ న్యూస్): జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దా ర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రయుధమని, ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఓటరు జాబితా సవరణ, నూతన ఓటర్ల నమోదుకు రాజకీయ నాయకులు సహకరిం చాలని కోరారు. రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# జాతీయస్థాయి ఎస్‌జిఎఫ్ ఖోఖో పోటీలకు తూము కుంట పాఠశాల విద్యార్థుల ఎంపిక



శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ ఖో ఖో పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూము కుంట విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గుర్రం సత్తి రెడ్డి బుధవారం ప్రకటించారు. తాజాగా తాండూర్ పట్టణంలో నిర్వహించిన 68వ రాష్ట్రస్థాయి ఖో ఖో అండర్-17 బాలుర విభాగ పోటీల్లో, తూము కుంట పాఠశాల విద్యార్థులు కృపా శేఖర్ (9వ తరగతి), ఆదిత్య (8వ తరగతి) అద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 21 నుండి 24 వరకు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీల్లో వారు పాల్గొంటారని సత్తి రెడ్డి తెలిపారు.ఈ విజయాన్ని గుర్తిస్తూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ వసంతకుమారి, మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల కృషి పట్ల ప్రశంసలు వెల్లువెత్తగా, వారికి జాతీయస్థాయి పోటీలలో విజయం సాధించేందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల్లో రాణించడం పాఠశాల గర్వకారణం. ఈ విజయంతో ఇతర విద్యార్థులకు స్ఫూర్తి కలుగుతుందని ఆశిస్తున్నాము అని తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఆంజనేయులు ముదిరాజ్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ గా బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు ముదిరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కనకనీ మొగులయ్య, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా యూత్ నాయకులు కుమ్మరి స్వామి, డైరెక్టర్లు తమ్మలి రామచంద్రయ్య, భరత్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజిలయ్య, యూత్ విభాగ అధ్యక్షులు చింతకాయల జంగయ్య ముదిరాజ్, బీసీ సెల్ అధ్యక్షులు మహేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా మాల మహానాడు నాయకులు అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

● వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు బి. వెంకటేష్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః ఎస్సీ మాదిగ వర్గీకరణకు వ్యతిరేకంగా మరియు జాతి హక్కుల రక్షణ కోసం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ జరగకుండా కేంద్ర ప్రభుత్వం బిజెపికి,కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడిని మాలలు అందరం కలిసికట్టుగా ఉండి ఎస్సీ వర్గీకరణ జరగకుండా పోరాడి రేపు జరగబోయే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా నలుమూలల నుంచి వివిధ గ్రామాలు, మండలాల నుంచి వివిధ సంఘాల నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్ పిలుపు నిచ్చారు.